సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

## ముఖ్యమంత్రికి విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానము



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనరసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించిన మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరి గుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలు, తహసిల్దారులను ఆదేశించారు. గురువారం ఆమె ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యవసాయ బోర్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతానికి మిగతా 2లో

## నిరుద్యోగులను ఎమ్మెల్సీ ఓట్లు అడిగే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీకి ఉందా

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే అశోక్ నగర్ లైబ్రరీకి రావాలి
- నిరుద్యోగులకు పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వ విఫలం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తే ధైర్యం లేదు



భువనగిరి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనుముల రేవంత్ రెడ్డిలు రాష్ట్రంలో అధికారం వచ్చి 14 నెలలు గడుస్తున్న తరుణంలో సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్త చేసి ఉంటే హైదరాబాద్ అశోక్ నగర్ లైబ్రరీకి రావాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ చేశారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వివేరా హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మూడు డీఏలను మిగతా 2లో

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో తనిఖీలను తీవ్రతరం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో భాగం గా నిఘాను, తనిఖీలను తీవ్రతరం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్‌లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఇసుక రీచ్‌ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన ఇసుక రీచుల వద్ద డ్రోన్ సర్వే సైతం చేయించడం జరుగుతుందన్నారు. పరిమితికి మించి ఇసుకను తవ్వినట్లయితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్‌లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి కొన్ని ఇసుక రీచుల ద్వారా అనుమతితో, అలాగే అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా జరగకుండా ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో 24 రీచ్‌లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామని, ఇందుకు పోలీసు సహకారం కావాలని జిల్లా ఎస్పీతో కోరారు. ప్రతి కొత్త రీచ్‌ను ఎంపీడీవో ప్రత్యక్షంగా పరిశీలించాలని చెప్పారు. నది లోతట్టు ప్రాంతంలో ఇసుక తవ్వడానికి వీలులేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను గట్టిగా అరికట్టాలని, ఇందుకు సంబంధం ఉన్న ప్రతి శాఖ అధికారి గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మిగతా 2లో

## ఎమ్మెల్సీ కవితను కలిసిన దళిత బంధు సాధన సమితి నాయకులు




నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో గురు వారం శాసనమండలి సభ్యులు కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని నివాసంలో లబ్ధిదారులు సమావేశామయ్యారు. అనంతరం నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యి చర్చించారు. కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని ఎన్నికల ముందు ఎలక్షన్ కోడ్‌తో ఆగిపోయిన దళిత బంధు లబ్ధిదారులందరికీ ప్రొసీడింగ్‌లు ఇచ్చామని, లబ్ధిదారులందరూ బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేశారని, ఇందుకు సంబంధించి నిధులు కూడా కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేశారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారులపై కక్ష కట్టి నిధుల విడుదలకు ఆటంకం కల్పిస్తుందని.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు గ్రౌండ్ అయిన వారందరికీ నిధులు విడుదల చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని లేకుంటే తామంతా వారికి మద్దతుగా ఎటువంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. రాష్ట్ర దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ మిగతా 2లో

సూర్య



# మంత్రి సహకారంతో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తామని మూడవవార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగిడి నాగేంద్రబాబు అన్నారు.మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డుకు చెందిన ఉత్తేర్ల యాదగిరి రిక్షా తొక్కు కుంటూ జీవనం సాగిస్తుండగా అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న విష యాన్ని తెలుసుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి సహకారంతో గురువారం నాగేంద్ర బాబు యాదగిరి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందచేశారు. కార్యక్రమంలో వార్డు బూత్ సభ్యులు వెంకట్‌రెడ్డి, గంగరబోయిన రాధిక, సంధ్య,సైదాలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో తనిఖీలను తీవ్రతరం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా 31 గ్రామాలలో ఇండ్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, అనుమతించిన ఇండ్లకు మాత్రమే ఇసుకను మంజూరు చేయాలని, ఈ విషయంలో ఎంపీడీవోలు తహసిల్దార్లు పూర్తి కఠినంగా ఉండాలని, అలాగే గృహ నిర్మాణ శాఖ పీడీ సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. శాంక్షన్ మంజూరు పత్రం ఇస్తేనే ఇసుక ఇవ్వాలని పునరుద్ఘాటించారు. ఇసుకకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యంగా ఉండవద్దని, అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇసుక పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు వెంటనే స్పందించాలని తెలిపారు. అనుమతించిన ఇసుక రీచ్ ల వద్ద, ముఖ్యంగా లోడింగ్ పాయింట్ల వద్ద సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను తవ్వేందుకు అనుమతి ఉంటుందని, సాయంత్రం 5 దాటిన తర్వాత ఎవరైనా లోడింగ్ పాయింట్ల వద్ద ఇసుకను తవ్వినట్లయితే కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు గాను గడచిన నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీములన్ని మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని అన్నారు. ఎక్కడ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా అయ్యే అవకాశాన్ని కల్పించవద్దని ఆయన కోరారు. తహసిల్దారులు ఎక్కడైనా ఇసుకకు అనుమతులు ఇస్తే ఒక కాపీని పోలీస్ డిపార్ట్మెంట్ కు ఇవ్వాలని కోరారు. దేవరకొండ ఏసీపీ మౌనిక మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తీసుకు వెళ్లే వారికి అలా తీసుకువెళ్లకుండా కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టగలిగామని, ఇకపై కూడా సంయుక్త బృందాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచులను తక్షణమే సందర్శించి వివరాలు ఇవ్వాలని, రిజర్వాయర్ల నుండి ఇసుకను తీసుకు వెళ్లినప్పుడు అలాగే ఇసుక డంప్ చేసే ప్రాంతం వద్ద రిజిస్టర్లను నిర్వహిస్తే అక్రమ రవాణాను అరికట్టవచ్చు అని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు. డిఎస్పీలు, ఆర్డీవోలు, ఎంపీడీవో లు, తహసిల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన దళిత బంధు సాధన సమితి నాయకులు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గం నుండి, నల్లగొండ రైతుబంధు సాధన కమిటీ కన్వీనర్ కందుల లక్ష్మయ్య కో కన్వీనర్ బడుపుల శంకర్, నాయకులు ఆదిమల్ల లింగయ్య, మరి రేణుక, రూపని రవి, దర్శనం రాంబాబు పోతిపాక యాదయ్య బాకీ నాగయ్య పుల్లెంల ఏడుకొండలు పాల్వాయి కృష్ణయ్య కందుల నాగార్జున కిన్నెర వెంకన్న ఎద్దుల వెంకన్న ఏపూరి జానీ బండారి యాదయ్య కొత్తపల్లి పిచ్చయ్య ఆధ్వర్యంలో సుమారు 200 మందికి పైగా దళిత బంధు లబ్ధిదారులు హాజరయ్యారు.

# 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆస్పత్రి, ఫీనిక్స్ ఫౌం డేషన్ సౌజన్యంతో నిర్వహించే 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువ జన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్య క్షుడు మేకల ప్రమోద్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 23 ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యా లయంలో 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. కంటి సమస్యలతో బాధపడే వారికి చండూరు మున్సిపాలిటీ నుండి మునుగోడు వైద్య శిబిరానికి రావడానికి ఉచిత బస్ రవాణా సదుపాయం కలదన్నారు. కావున చండూరు మున్సిపాలిటీ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# నిరుద్యోగులను ఎమ్మెల్సీ ఓట్లు అడిగే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీకి ఉందా

(మొదటిపేజీ తరువాయి)

పెండింగ్ పెట్టింది...కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టిందని అన్నారు.ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదని, కాంగ్రెస్ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తా అని హామీని అమలు చేయడం లేదు.రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్న సంవత్సరం పూర్తి రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేసే ఉంటే అశోక్ నగర్ లైబ్రరీకి వచ్చి నిరుద్యో గులను ఎమ్మెల్సీ ఓట్లు అడిగే దమ్ము ధైర్యం ఉందా అని ధీమా వ్యక్తం చేశారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చేయకపోవడంతో పేద విద్యార్థుల మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి విద్యార్థికి విద్యను అభ్యసించడానికి ఐదు లక్షల వరకు విద్య భరోసా కార్డును ఇంతవరకు ఇవ్వలేదని మండిపడ్డారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 317 జీవో తెచ్చి ఉద్యోగస్తులను ఇబ్బందికి గురిచేశారని అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఏ ఒక హామీ కూడా అమలు చేయడం లేదని,మార్పు పేరుతో అధికారం లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజలకు ఎలాంటి మార్పు రాలేదని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ స్థానం కాంగ్రెస్ పార్టీ వచ్చింది. గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే దోపిడీ చూశాం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దోపిడీ చూస్తున్నాం అని హితవు పలికారు.అదేవిధంగా కనీసం పార్టీ కి కానీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ పోటీ చేసే దౌర్భాగ్యం పరిస్థితి తెలంగాణలో దాపరించిందని ఆయన గుర్తు చేశారు.(దానం నాగేందర్)భాజపా ప్రభుత్వం ఐటి స్లాబులను పెంచి మధ్యతరగతి ప్రజలను అందుకుంటుంది. పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వలు పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం పేద కుటుంబాల కోసం రెండున్నర లక్షల నుండి 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు చేసిన ఘనత కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందజేయవలసిన ఆరు గ్యారెంటీ ల పథకంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట మార్చాలని మండిపడ్డారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇంతవరకు మెడికల్ రియంబర్స్మెంట్ ఇవ్వలేదని, కాంగ్రెస్ చిత్తశుద్ధి ఉంటే ఖాళీగా ఉన్న లెక్చరర్, ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర,కొర లెక్చరర్లు, ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. మహిళ విద్యార్థులకు ఇస్తానన్న స్కూటీ ఏమైందని, మహిళలకు 2500 ఏమయ్యాయని, వేతన సవరణ కమిటీ చట్టబద్ధత సవరణ చేయాలని అన్నారు.నిరుపేద కుటుంబాలకు ఉజ్వల పథకం ద్వారా 500 లకే గ్యాస్ అందిస్తుందని, కేంద్రంలో దరిద్ర రేఖకు చెందిన ప్రతి కుటుంబానికి 5 కిలోల చొప్పున ఉచిత బియ్యాన్ని అందజేస్తుందని అన్నారు. ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరుతుందని అన్నారు. నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, అన్నారు. 8 వేల 350 కోట్లు డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు బాగి పడిందని అన్నారు.రాజకీయం అంటే పార్టీ ఫిరాయింపులు, తిట్టడమేనా రాష్ట్ర అభివృద్ధిపై ఏ మాత్రం ధ్యాస లేదని దురహంకార పాలన చేస్తున్నట్లు ఆరోపించారు. భూపాలపల్లి రాజలింగం హత్య పైన.రాజకీయలకు అతీతంగా రాజలింగం హ్యతను పోలీసులు దర్యాప్తు చేయాలి.రాజలింగం హత్య పైన సమగ్రమైన విచారణ చేయాలని భాజపా పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాం. ఏ రకమైన హత్యలు జరిగిన పోలీసులు కఠిన వ్యవరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, జాతీయ నాయకుడు వేముల అశోక్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద మహేందర్ గుప్తా, రాష్ట్ర నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం,మేడి కోటేష్, జనగాం నరసింహ చారి, పట్టణ, మండల, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో జింకకు గాయాలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కుక్కల దాడిలో జింక గాయప డిన సంఘటన మండలంలోని దామర భీమరపల్లి గ్రామ పరి ధిలో చోటుచేసుకుంది. ప్రజ లు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ సిబ్బంది మర్రిగూడ మండల కేంద్రం లో ఉన్న వెటర్నరీ దావకానకు తీసుకొచ్చారు. జింకకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంత రం డాక్టర్ సురేందర్ మాట్లాడుతూ కుక్కల దాడిలో జింకకు మూడు నుంచి నాలు గు ఘాట్లు పడ్డాయని డిహై డ్రేషన్ గురైన జింకకు ఫ్లూయి డ్స్‌తో పాటు యాంటీబ్యాటిక్స్, పెయిన్ కిల్లర్ చేసా మన్నారు. రెండు గంటల తర్వాత టెంపరేచర్ కండిషన్ స్టేబుల్‌గా ఉందని ఆయన తెలిపారు. జింక పరిస్థితిని బట్టి జిల్లా వెటర్నరీ హాస్పిటల్‌కు తరలించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించినట్లు డాక్టర్ వెల్లడించారు. దామర భీమనపల్లి, కమ్మగూడ విస్తారా ప్రాంతాలలో జింకలు ఎక్కు వగా నివసిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా కుక్కల దాడిలో జింకలు చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఫారెస్ట్ అధికారులు మాత్రం జింకలకు సంబంధించి ఎటువంటి రక్షణ ఎలిమెంట్స్ చేయడం లేదన్న ఆరోపణలు మండల వ్యాప్తంగా ఉన్నాయి. వన్యప్రాణి సంరక్షణ ఆక్ట్ 1972 ప్రకారం వాటికి ఏ విధమైన రక్షణ చర్యలు కల్పిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వేసవికాలం సమీపిస్తుండడంతో జింకలకు నీటి సౌకర్యం లేకపోవడంతో అవి గ్రామాలకు వచ్చి కుక్కల దాడిలో బలవుతున్నాయి. జింకలు నివసించే ప్రదేశంలో అక్కడక్కడ కుళాయి ఏర్పాటు చేసి నీటిని అందుబాటులోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యాచరణ ప్రణాళికను అధ్యయనం చేయడం జరిగిందని, మిషన్ భగీరథ గ్రిడ్‌లో అలాగే నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని, అలాగే అంతర్గత సరఫరా లో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందని, ఎక్కడైనా హ్యాండ్ పంపులు, తాగునీటి పైప్ లైన్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. తాగు నీటి ట్యాంకులను, ఓహెచ్‌ఎస్‌ఆర్లను శుభ్రం చేయించాలని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని తాగునీటి ట్యాంకులపై తప్పనిసరిగా మూతలు ఉంచాలని తెలిపారు. మిషన్ భగీరథ ఈఈ వంశీ కృష్ణ మాట్లాడుతూ వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న ప్లాన్ ఏ, బి, సి కార్యక్రమాలపై వివరించారు. నూటికి నూరు శాతం మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అయ్యే చోట గ్రామపంచాయతీ మోటార్లను వాడవద్దని తెలిపారు. ప్లాన్ సి కింద ఎక్కడ తాగునీటి ఓనర్లు లేని చోట మాత్రమే వ్యవసాయ బోర్లు లీజుకు టీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామాలలో తాగు నీటి ట్యాంకులు, పథకాలు, పైపులైన్లు లీకేజీ వంటి ఉంటే తక్షణమే గుర్తించాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మేకల కృష్ణయ్య సమాజానికి చేసిన సేవలు మరువలేనిది

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



మోతే, మేజర్‌న్యూస్ : మేకల కిష్టయ్య సమాజానికి చేసిన సేవ మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారంమోతే మండలం సర్వారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేకల కిష్టయ్య దశదినకర్మకు హాజరై ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన మేకల కిష్టయ్య తన జీవితాంతం సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచిన మహానుభావుడు కిష్టయ్య అన్నారు. ఎన్నో కష్టాలు వచ్చినా వాటిని భయపడకుండా ముందుకు సాగాలని అన్నారు. తన బంధు మిత్రులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా నిలిచారని అన్నారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు భయ్యా మల్లయ్య యాదవ్, జటంగి గురవయ్య, భయ్యా మల్లికార్జున్ యాదవ్, ఉప్పల అంజయ్య యాదవ్, వేల్పుల లింగయ్య యాదవ్, ములకలపల్లి శ్రీను భయ్యా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ జిందేషా మదార్ సాహెబ్ దర్గా

### షరీఫ్ ఉరుసు ఆహ్వాన పత్రికను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్‌కు అందజేత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామంలోని హజ్రత్ జిందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ ఉరుసు ఆహ్వాన పత్రికను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్‌కు గురువారం హైద్రాబాద్‌లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో యండి.అక్బర్, షేక్ షకుర్, సురుగు జంగయ్య, బండారు మదార్, యండి.జుబేర్, ఏ.మనోహర్, పి.శివ తదితరులు ఉన్నారు.

# భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ

పరిసరాల స్వచ్ఛత పై అవగాహన కల్పించే ప్రయత్నంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా సీనియర్ మేనేజర్ కే ఎన్ కే ప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పని ప్రదేశాలు ఇతర బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాక, ఇతర పరిసరాల శుభ్రత, స్వచ్ఛత గణనీయంగా మెరుగుపడిందని ఆయన అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవల్లో భాగంగా సంస్థ నల్గొండ గోదాము నుండి జిల్లా కలక్టరేట్ వరకు గురువారం సామూహిక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు స్వచ్ఛ భారత్ నినాదాలతో కలక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి స్థానికుల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు బిల్లా శ్రీనివాస రావు, సతీశ, పవన్, కుసుమ, కాసిరెడ్డి, సుకుమార్, ఆదిమల్ల శంకర్, రాము మరియు నిర్వాహకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిట్టలగూడెం కాంగ్రెస్ నాయకులు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గురువారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్‌లో జరిగి నటువంటి పిట్టలగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి యాదగిరి చిన్న కుమారుడైన కాంగ్రెస్ యువజన నాయకుడు బైరి బాలకృష్ణ వివాహ మహెూత్సవంలో, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మరిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్ట నర్సింహా, కాంగ్రెస్ మండల నాయకులు మారపాక అంబేద్కర్, బొల్లం సత్యనారాయణ, మరెడ్డి దయాకర్ రెడ్డి, ఎం.డి.అస్లాం బాబా, బొల్లం కృష్ణ, కట్ట వెంకటేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మహాశివరాత్రి జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూర్గులతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ఈ నెల 24 నుండి 28వ వరకు నుండి జరగనున్న మహాశివరాత్రి జాతర పర్విదిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మీ, కమిటీ సభ్యులు పెండెం సైదులు, మాలోతు బాలమణినాగు, పగిడిమర్రి సోములు, మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లూరి సురేష్‌రెడ్డి, రహీం,ప్రవీణ్, అజయ్, పాండునాయక్,రంగారెడ్డి,అజీజ్,కృష్ణారావు, వెంకయ్య, నాగుగంట సైదులు,పెండెం సైదులు, గోవర్ధన్,రవి,కరుణాకర్, మిన్నయ్య, వెంకటేశ్వర్లు, రంగప్ప,ఆలయ అర్చకులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం పరిశీలన



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ సైదులు, ఎంఈవో సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ రవీందర్ నాయక్ పరిశీలించారు.

# కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి మిర్చి రైతులను ఆదుకోవాలి

### – తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మార్కెట్ జోక్యం పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ రాష్ట్ర ప్రభుత్వానిన డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని ఎర్రకుంటతండాలో మిర్చి పంటను ఆమె రైతు సంఘం నాయకులతో కలసి పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మిర్చి పంటలను ప్రధానంగా ఖమ్మం,వరంగల్ జిల్లాల్లో అధికంగా, ఇతర ప్రాంతాలలో కూడా పండిస్తున్న రైతులు మార్కెట్లో అతి తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెట్టి మిర్చి పంటను పండిస్తున్న రైతులు మార్కెట్లో రూ.9 నుండి 10 వేలకు అమ్ముకోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.క్వింటాకు రూ.25 వేల ధర పడితేనే రైతులకు లాభమన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనల మేరకు పంటలకు అయ్యే ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, మద్దతు ధరల గ్యారెంటీగా అమలు చేయడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకరావాలని రైతు సంఘాలు దేశవ్యాపితంగా పోరాడుతున్నారని ఆమె అన్నారు.రైతాంగం చేస్తున్న పోరాటాల వలన ఎలాంటి స్పందన లేకపోగా మిర్చి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విషమ పరిస్థితులు ఏర్పడిన కేంద్ర పాలకులు ఏమి పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారని అన్నారు.డాక్టర్ స్వామినాథన్ కమిషనర్ ప్రతిపాదనల ప్రకారం మిర్చి క్వింటాకు రూ.35వేల ధర పడుతుంద న్నారు.రాష్ట్రంలో మిర్చిబోర్డు ఏర్పాటు చేసి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనల మేరకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలన్నారు.గతంలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసి రైతుల మిర్చి పంటను నిల్వ చేసుకోవడానికి వీలు కల్పించాలని రైతు సంఘాలు పోరాడుతున్నా కేంద్ర పాలకులకు ఎలాంటి స్పందన లేదన్నారు. కేంద్ర పాలకుల నిర్ణయాలు శీతల గిడ్డంగులపై కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి అన్నారు. నాపెడ్ ద్వారా మిర్చి పంటకు క్వింటాకు రూ.25 వేల ధరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలన్నారు. రాష్ట్రంలో మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంబాల శ్రీనివాస్, దొడ్డా వెంకటయ్య,కౌలు రైతుల జిల్లా అధ్యక్షుడు అన్నెం పాపిరెడ్డి,మామిడి నరసయ్య,మామిడి వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోటమ్మ,సీనియర్ రైతు సంఘం నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి,సారెడ్డి పాపిరెడ్డి, చింత్రియాల రవి, అంకయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని తమ్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మోర్తాల నాగిరెడ్డి గురువారం ఉచితంగా క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్రిష్టపట్టె ప్రాంతాన్ని స్పోర్ట్స్ హబ్బుగా తయారు చేయడమే నా ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు తన్నీరు శ్రీను, కొమ్మరబోయిన పవన్ పాల్గొన్నారు.



సూర్య



# ఘనంగా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు

## – పిట్టల బాలరాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన సందర్భంగా, రాష్ట్ర సేవాదళ్ ఆఫీసులో ఘనంగా నిర్వహించినారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడిన నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావటానికి, అన్ని జిల్లాలలో సేవల నాయకులు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రావటానికి సేవాదళ్ రాష్ట్ర నలుమూలల నుంచి కష్టపడి పనిచేసి నామని తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో సేవాదళ్ నాయకులు కార్యకర్తలు కష్టపడతారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్‌కి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా మూ అని తెలిపారు. రాష్ట్రంలో మా రాష్ట్ర అధ్యక్షుడికి కార్పొరేషన్ లేక ఎమ్మెల్సీ ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ తరుపున కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నరసింహ, రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు చప్పుడు శిరీష, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాణిక్యం, మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు సాగర్ రెడ్డి, మహిళా నాయకురాలు ప్రమీల జనరల్ సెక్రటరీ ఎండి వాజిత్, రాజేష్ ఆలేరు అసెంబ్లీ రాజశేఖర్, జల్తా రాజు, యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ రాజేష్, బోనగిరి టౌన్ నాయక్ రాజేష్ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక హుస్సేనా బాద్‌కు చెందిన గొర్ల బాలకృష్ణ తమ్ముడు గొర్ల ఆనంద్ వివాహ వేడుకలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల శోభ, గొర్ల వీరస్వామి, గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బాబు రావు, కూర వెంకటేష్, తుమ్మటి పండు, బర్రె నరేష్, తాడూరి నర్సింహా బెండ శ్రీకాంత్, కూరగాయలు శ్రీను, మజర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైంది

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అమలు కానీ వాగ్ధానాలు ఇచ్చి మాయమాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్న కాంగ్రెస్ నాయకుల మీద ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనే రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తామని చెప్పిన మంత్రులు ఎక్కడన్నారు.పేద ప్రజల రక్తాన్ని పీల్చాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.అప్పుల భారాన్ని ఎల్ఆర్ఎస్ రూపంలో ప్రజల మీద వేస్తున్నారన్నారు. ఢిల్లీకి మూటలుగా పంపడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఏటిఎంగా చేసుకుని ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ఖర్చు చేయడానికి ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడికి తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెంటెంట్

# విష్ణుమూర్తికి ఘన సన్మానం



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా నూతన ఎక్సైజ్ సూపరిండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన విష్ణుమూర్తికి యాదాద్రి భువనగిరి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో గీతా కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, నందనంలో తాటి ఈత ఉత్పత్తుల నీరా పరిశ్రమల కేంద్రాన్ని సత్వరమే ప్రారంభించాలని సంఘం ఆధ్వర్యంలో కోరారు. గత రెండు సంవత్సరాల కాలంగా తాటి చెట్ల పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన శాశ్వత వికలాంగులైన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో ప్రభుత్వ జాప్యాన్ని నివారించి సత్వరమే బాధిత కార్మికులను ఆదుకునే విధంగా పెండింగ్ ఎక్స్‌గ్రేషియా నిధులను విడుదల చేయాలని. ప్రభుత్వం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఇస్తున్న సేఫ్టీ కిట్లను వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికునికి అందించి ప్రమాదాల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాలను నిరోధించి, గ్రామాలలో డ్రగ్స్‌కు గంజాయి లాంటి మత్తు పదార్థాలని అరికట్టి యువతను కాపాడాలని సంఘం ఆధ్వర్యంలో కోరడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ కలుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, బస్వాపురం కల్లు గీత సహకార సంఘం గ్రామ కార్యదర్శి మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా పంచకుండాత్మక యాగం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ దివ్య విమాన బంగారు గోపురం మహాకుంభ సంప్రోక్షణ, పంచకుండాత్మక యాగం. రెండవ రోజు ఉదయంతిరువీది సేవ, యాగశాల ప్రవేశం,వేద ఇతిహాసాది పురాణ స్తోత్ర పారాయణం, మూల మంత్ర, మూర్తి మంత్ర హోవనములు, నిత్య పూర్ణాహుతి, నివేదన, నీరాజన మంత్ర పుష్పము, శాత్తుమొరై, తీర్థ ప్రసాద గోష్ఠి శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ, ద్వారాది కుంభార్చన, బింబ, కుంభ, మండల, అగ్ని ఆరాధన,మూర్తి మంత్ర హోమాలు, వారుణానువాక హోమము, ఛాయది వాసము, నిత్య పూర్ణాహుతి, నివేదన, తీర్థ ప్రసాద గోష్ఠి, తిరువీధి సేవ.. ఆలయ అర్చకులు నిర్వహించినారు. 23న సుదర్శన లక్ష్మీ నరసింహ దివ్య విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠా మహోత్సవం జరుగనున్నవి. ఈ వేడుక ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు, పారాయనీకులు, యజ్ఞాచార్యులు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి ఆలయ ఈవో ఏ.భాస్కరరావు, డీఈఓ డి.భాస్కర్ శర్మ ఏఈఓ లు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీసే చర్యలు సరికాదు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి రియల్టర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు గురువారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ తెలంగాణలో ఫార్మ్ ల్యాండ్ ఎవరూ కొనవద్దని పత్రికా ప్రకటన చేశారు ఇప్పటికే హైడ్రా పేరుతో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి పేదల బతుకును బుగ్గిపాలు చేసి రంగనాథ్ సాధించింది ఏమీ లేదు పైగా ఇలాంటి మాటలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా తుడిచి పెట్టే విధంగా పెట్టుబడి దారుల్లో భయం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేసి రియల్ టర్ల ఆత్మహత్యకు కారణం అవుతున్నాడు. ఒక ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి ఇలాంటి బాధ్యత రహితమైనటువంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు మీరు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందాలనుకుంటే సీఎంకి మంచి సూచనలు చేయండి అంతేగాని ఇలా రియాల్టర్ ఉసురు పోసుకోవడం, పేదల బతుకులు నాశనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ తీసుకురావడం హర్షిస్తున్నామని కానీ కటాఫ్ డేటు నాలుగు సంవత్సరాల క్రితం వరకు పెట్టడం బాధాకరమని ప్రస్తుతం వరకు దాన్ని పొడగించి ఎల్ ఆర్ ఎస్ విధానాన్ని అమలు చేయాలి తిరిగి జిపి లేఔట్ లో ప్రారంభించాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కౌకుంట్ల బాల్రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేకల రాజు, ఆర్ఎస్ స్వామి గౌడ్,పసల శీను, కొంగరి శంకర్, గంగసాని నవీన్, సిలివేరు కిషోర్, ఆకుల చంద్ర మౌళి, ఆలేరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి

# కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలి

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలల స్టేట్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తేవాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈరోజు గురువారం మాల్ భారతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం చెందిన ప్రైవేట్ కళాశాల రాష్ట్ర నాయకులు, వాసవి కాలేజ్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ మాదారం రమేష్ గౌడ్, పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి భారతి జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుదిన మౌని హనుమంతు, వైస్ ప్రిన్సిపల్ కే.ఆంజనేయులు, డైరెక్టర్లు ధనలక్ష్మి, సునిత, కాలేజీ స్టాఫ్ కే.శేఖర్ గౌడ్, సాయి భవాని, గిరి ప్రసాద్, నరసింహ, రమేషు, లక్ష్మయ్య, జంగయ్య, వెంకటేష్, రాజు, ఏడుకొండలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించి మెమొంటోళ్లు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెంటోలు అందజేశారు.



## వివాహ ఖర్చులకు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న వట్టికోటి శేఖర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి లచ్చయ్య ఆయన కూతురు ప్రశాంతి వివాహనికి రావాలని గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభలేఖను అందజేశారు. కూతురు వివాహం చేయడానికి బోయపర్తి లచ్చయ్య ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఆయన వివాహా ఖర్చులకు రూ.10,000/-లను ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్నా వారికి అండగ ఉండాలని సంకల్పంతో ఆర్థిక సహాయం చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య, జాల జంగయ్య, బోయపర్తి గణేష్, ఒగ్గు సైదులు, బోయపర్తి సంజీవ, రామలింగయ్య, గిరి, సాయికుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న ఎన్నుకున్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చెల్లదు



కోదాడ, మేజర్‌న్యూస్ : ఈనెల 16న కబడ్డీ అసోసియేషన్ అడహాక్ కమిటీకి సం బంధం లేకుండా ఎన్నుకున్న సూర్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌ను రద్దుచేస్తూ జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ భూలోక రావు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ కోదాడ అధ్యక్షులు ఎస్.కే.బాగ్దాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ క్రీడాకారులు కాని వారిని కబడ్డీతో సంబంధం లేని వ్యక్తులను జిల్లా, మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఈనెల 16న ఎన్నుకున్న కమిటీలు అన్ని రద్దు చేసినట్లు తెలుపుడంతోపాటు సూర్యాపేట జిల్లాలో అన్ని కబడ్డీ కార్యకలాపాల నిర్వహణ కోసం అడహాక్ కమిటీ పని చేస్తుందని తెలిపారు. నిజమైన జిల్లా క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి కమిటీలు రద్దు చేసిన భూలోకరావుకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలం దరికీ కబడ్డీ క్రీడాకారులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ గౌరవాన్ని భంగపరిచేలా ప్రవర్తించి అసోసియేషన్ నియమావళిని ఉల్లంఘించిన వ్యక్తులను అసోసియేషన్ నుంచి బహిష్కరించాలని కబడ్డీ జిల్లా క్రీడాకారులందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రములోని సాయి సుమంగళి గార్డేన్స్‌లో జరిగిన వర్కాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య కుమారుడు పవన్ పవిత్ర వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్ర జగన్, యాదగిరి, మేకల వెంకటయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, జంగయ్య,నసర్లపల్లి మాజీ యం.పి. టి.సి. చెట్టిపల్లి రాములు, డీలర్ వెంకటయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

## 8 నూతన శాఖలకు అనుమతులు మంజూరు




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు నూతనంగా ఎనిమిది శాఖల ఏర్పాటు కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతులు మంజూరు చేసిందని అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్ గురువారము ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి, నల్గొండ, వనపర్తి, నకిరేకల్, నాగర్ కర్నూల్, కోదాడ, బడంగ్ పేట్, జనగాం నూతన బ్రాంచ్‌లకు అనుమతులు మంజూరయ్యాయని వారు తెలిపారు. దీంతో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ శాఖలు 22గా మారనున్నాయని వారన్నారు. బ్యాంకు ప్రారంభించిన అనతి కాలంలోనే ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు విస్తరణ కాబోతుందని ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ బ్యాంకు అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి సహకరిస్తున్న ఖాతాదారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నూతన శాఖల ఏర్పాటు కోసం పనులు మొదలు పెడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, మక్తల నరసింహ తదితరులు ఉన్నారు.

## మహాధర్నాకు తరలివెళ్లిన న్యూ డెమోక్రసీ నాయకులు

### - దరవత్ రవి



మునగాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామం నుండి సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పదిహేను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్టిసిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్, మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ నాయకులు వీరబోయిన బాలయ్య, పొన్నం బ్రహ్మం, యల్లావుల సైదయ్య, బూరగొమ్ముల కోటయ్య, వీరయ్య, కిట్టయ్య, కోటయ్య, యల్లావుల శివ, గడ్డం రామానుజం, దరావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అవసరం

### - విద్యాధికారి వెంకటేశ్వర్లు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన కంప్యూటర్, ప్రింటర్‌ను గురువారం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి సహకారంతో ముకుందాపురం గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం ఆటో నీ ఏర్పాటు చేయడం, పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎంప్లాయిస్, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు హనుమంతరాజు, పందిరి బ్రాహ్మరెడ్డి, నర్రా ఎల్లారెడ్డి, గ్రామస్తులు కోటిలింగం, అంజి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

### చేల్లం పాండురంగారావు, పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గురువారం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే లక్ష్యంతో చదవాలని, చెడును తుంచేసి మంచిని అలవర్చుకొని ముందుకు సాగాలని, మాదకద్రవ్యాలకు విష సంస్కృతికి ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండి చదవాలన్నారు. పిఆర్ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే, ఎంచుకున్న మార్గం సరి అయినది కావాలని దానికోసం విద్యార్థులు కృషి చేయాలని ఉద్దేశంతో పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం పాటు ,విద్యార్థులను విద్యతో పాటు సామాజిక అంశాలలో కూడా ముందుకు సాగేలా చైతన్యవంతం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని, గురువుల శ్రమను వృధా పోకుండా గమ్యం వైపు పట్టుదలతో పయనించాలని ఆయన అన్నారు. పిఆర్ఆర్. ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సుమారు 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం. పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఫౌండేషన్ నెంబర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# పదవతరగతి విద్యార్థులకు ఫ్యాడ్స్ పెన్నుల పంపిణీ



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు త్రిపురం సుధాకర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్యాడ్స్,పెన్నులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా విద్య,వైద్యరంగాలతో పాటు దివ్యాంగులకు, నిరుపేద కుటుంబాల వారికి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థిని,విద్యార్థులుమంచిగా చదువు కుని తల్లిదండ్రుల ఆశయాలను నెర వేర్చాల న్నారు.పదవ తరగతి పరీక్షల్లో మంచి జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.1116లు నగదు బహుమతి అందిస్తానని క్లబ్ సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి,చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి,విశ్వనాథ్,పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి,బుచ్చిరెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహె చ్‌వో కోటాచలం

## – వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యాన్ని డిఎంహెచ్‌వో డాక్టర్ కోటా చలం గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఓపి విభాగం, అటెండెన్స్ రిజిష్ట్రర్‌ను పరిశలించారు.ఆస్పత్రిలో వైద్య సేవల కోసం వచ్చిన గర్భిణీలతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అనంతరం మండల పరిధిలోని గారకుంట తండాలో నిర్వహించిన నిక్షయ్ శివర్ క్యాంపును ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం తగ్గడం,రాత్రిపూట జ్వరంతో కూడిన చెమట పట్టడం,దగ్గినప్పుడు రక్తం పడటం, ఆయానం ఉన్న ప్రతి ఒక్కరు వందరోజుల నిక్షయ్ శివర్ క్యాంపులో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలన్నారు.టీబీ రహిత సమాజం నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. టిబి అనుమానిత లక్షణాలు ఉన్న వారందరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.51 మందికి తెమడ పరీక్షలు, 13 మందికి ఎక్స్‌రే కొరకు హుజూర్‌నగర్ ఏరియా హాస్పటల్‌కు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్,వీరయ్య,టీబీ నోడల్ సూపర్‌వైజర్ అంజయ్య, అశోక్,సాయి,ఎంపిహెచ్‌ఏ శ్రీనివాస్,ఉపేందర్,గ్రామ కార్యదర్శి రమ్య,మమత, విజయ,కవిత, విజయ్‌కుమార్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## – ఎస్ఐ జి.ముత్తయ్య



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగగిరికి గ్రామానికి ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లుండగా మార్గమధ్యలో కాచవారిగూడెం స్టేజీవద్దకు రాగానే పట్టణానికి చెందిన యరగొర్ల గంగరాజు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా లింగగిరి వాగు నుండి ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# రాజు కుటుంబానికి నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెదురవారిగూడెంలో లింగంపల్లి రాజు అనే వ్యక్తి గత 10 రోజుల క్రితం అకాల మరణం చెందాడని తెలిసి నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ సట్టు నాగయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం బతుకమ్మ పూలకని వెళ్లి చెట్టుపై నుండి కిందపడి నడుము విరిగగా ఎన్నో హాస్పటల్లో చూపించి, ఎంతో ఖర్చుపెట్టి ఇక లాభం లేక ఇంటికి తీసుకురాగా మంచానికే పరిమితమైన లింగంపల్లి రాజు గత పది రోజుల క్రితం మరణించాడన్నారు. గత 15 సంవత్సరాలుగా తన భర్తకి ఒక తల్లివలె సేవలు చేసిన యశోదకు సానుభూతి తెలిపి, మనోధైర్యాన్ని కల్పించారు. రాజు దిశదినకర్మకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సట్టు స్వామి, సట్టు చరణ్, సట్టు హరిప్రసాద్, లింగయ్య, మహేశ్వరి, అనసూయ, లక్ష్మి, సరిత, సత్యమ్మ, తిరుపతమ్మ, శిరీష, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో అతిపెద్ద ఉద్యోగ సంస్థ ఏఐఈఏకు గుర్తింపునివ్వాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : భారతదేశ వ్యాప్తంగా నిరుద్యోగ సంస్థ విపరీతంగా పెరుగుతున్న సందర్భములో ఎల్ఐసిలో 3, 4 తరగతి ఉద్యోగులు 1997లో 57441 ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య ప్రస్తుతం 42632కు పడిపోయిందని సూర్యాపేట ఐసిఈయూ అధ్యక్షులుఎల్ మోహన్‌సింగ్ అన్నారు. గురువారం భారతీయ జీవిత భీమా సంస్థ ఎల్ఐసిలో అతిపెద్ద ఉద్యోగ సంస్థ అయిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఎల్ఐసి బ్రాంచ్ ప్రాంగణంలో ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మధ్యాహ్నం భోజన సమయానికి ముందు ఒక గంట సమ్మె చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15వేలకు పైగా ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని అన్నారు. భారతీయ జీవిత భీమా సంస్థ దేశ ప్రగతికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని, అటువంటి ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం విడనాడాలని తెలిపారు. సమ్మె ప్రధాన డిమాండ్లు అయిన 3, 4వ తరగతి ఉద్యోగుల నియామకాలను వెంటనే చేపట్టాలని, అంతర్జాతీయ ఎల్ఐసిలో అతిపెద్ద ఉద్యోగ సంస్థ ఏఐఈఏకు గుర్తింపు నివ్వాలని, 1996లో నోటిఫికేషన్ ద్వారా నియామకం అయిన వారందరికి పాత పెన్షన్ స్కీం వర్తింపజేయాలని ఎంవో-జీఓ 57 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శంకర్, చాందపాషా, దామెర్ల ఎల్లేష్ కుమార్, శివకుమార్, రవీందర్, నరేష్, సంజీవయ్య, సువర్ణ, అరుణ, కార్యవర్గ సభ్యులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైవు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైవు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట వున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృజించడం సాధ్యమా?

ప్రకృతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని విభూతి భూషణ్ బందోపాధ్యాయ 'వనవాసి' నవలలో అద్భుతంగా చిత్రించారు. 'అడవి గాచిన వెన్నెల' అంటారు. కానీ చంద్రోదయాన్ని, హొయలు పోయే వెన్నెల అసలుసిసలు సౌందర్యాన్ని అడవిలో మాత్రమే చూడగలం. 'అడవి తల్లికీ దండాలో' అని మనవాళ్ళు పాడుకుంటారు. అటవీ వైవిధ్యాన్ని, మాయమర్మం ఎరుగని ఆదివాసుల జీవన రీతులను అల్లం రాజయ్య, సాహుల 'కొమురం భీము', వసంతరావు దేశ్‌పాండే 'అడవి' నవలల్లోనూ చదివి ముగ్ధులమవుతాం. కేశవరెడ్డి నవల 'అతను అడవిని జయించాడు' ఒక దృశ్యకావ్యమనే చెప్పాలి. అల్లం శేషగిరిరావు రాసిన వేట కథల్లోనూ అడవి ఔన్నత్యం రూపుగడుతుంది. తెలుగు కవులకీ, కథకులకీ అడవి గొప్ప ప్రేరణ, తరగని ఇతివృత్తం.

ఇవాళ నల్లమల్లలో యురేనియం తవ్వకాలంటే మండిపడుతున్న కవులు, రచయితలు తమ కలాలకు పదునుపెట్టారు. అడవిని స్మరిస్తున్నారు. అడవి వస్తువుగా కవిత్వాన్ని సృజిస్తున్నారు. నిజానికి గొప్ప సాహిత్యసృష్టికి అడవులే కదా మూలం. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల్లో అరణ్యాల వర్ణన కమనీయం. బెజ్జారపు రవీందర్ రాసిన 'తాటక' నవల అడవుల్ని నిర్మూలించే వారికీ, వాటిని కాపాడుకోవాలనుకునే వారికి మధ్య జరిగిన ఘర్షణని ప్రతీకాత్మకంగా చూపింది. అడవుల్లేని ప్రపంచాన్ని ఊహించగలమా? అడవుల్ని నిర్మూలిస్తేనే విద్యుత్ వెలుగులు లభిస్తాయంటే ఆ వెలుగులు ఎవరికోసం? ఎందుకోసం? అనే ప్రశ్నలు సహజం. అరణ్యం పట్ల సృజనశీలుర అమేయమైన మమకారమే ఈ ప్రశ్నలకు మూలం. ఇది అరణ్యాలను కాపాడుకునే దిశగా క్రియాశీలతని సంతరించుకోడం ఇవాల్టి అవసరం. రేవు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా పూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు.

# ఐదు రోజులపాటు పెద్దగట్టుకు కులమతాలకు అతీతంగా జనజాతర

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పెద్దగట్టు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట పట్టణ పరిధిలోని దురాజ్‌పల్లిలో మాఘ మాసంలో ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగిన పెద్దగట్టు జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి కులమతాలకు అతీతంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు.

***దేవతామూర్తులతో కూడిన దేవరపెట్టె..***

జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం కేసారం నుండి దేవరపెట్టె తరలింపు. దీనినే అందనం పెట్టె, అందనపు సౌడమ్మ పెట్టె, లింగమంతుల స్వామి చౌడమ్మ పెట్టె అని పిలుస్తారు. మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన బైకాని వంశస్తుల ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో తంతు జరిపించారు. ఈ దేవరపెట్టెలో యాదవులు ఆరాధించే 33 దేవతా గణం ఉంటారు. వారు చౌడమ్మ, గంగ, యలమంచమ్మ, ఆకుమంచమ్మ, మాణిక్యమ్మ, 5గురు రాజులు, 5 చెంచులు, భూమి నేడు, భూసాని వినాయకుడు, బ్రహ్మ, వారావహతారం, లింగమంతుల స్వామి, అంబారిపై పాపాణాక్షి, నాగేంద్రుడు ఉంటారు.

***మొదటి రోజు దేవరపెట్టె తరలింపు...***

ఫిబ్రవరి 16 ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామంలో దేవరపెట్టె తరలింపుకు ముందుగా మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెను అలంకరించారు. వీరు మెంతబోయిన, మున్న, గొర్ల వార్ల సహకారంతో దేవరపెట్టెకు పూజలు నిర్వహించారు. బైకానులు బేరీలు, డప్పు చప్పుల్లతో కథానానం రూపంలో లింగమంతులు, చౌడమ్మలను ఆరాధిస్తూ మెంతబోయిన గొర్ల వంశీయులతో దీపారాధన చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్యన ఓ లింగా ఓ లింగా నామస్మరణతో పాదయాత్రగా పెద్దగట్టుకు చేరుకొని సాంప్రదాయం ప్రకారం యాదవుల హక్కుదారులైన మున్న, మెంతబోయిన వంశానికి చెందిన ప్రతిమ ఇంటి నుంచి మహిళలు మంద గంపలను మోసుకుంటూ జాతరకు బయలుదేరినారు. వీరు దేవరపెట్టె ఊరేగింపుతో పాటు గంపలను ఎత్తుకొని వచ్చి లింగమంతుల స్వామి చౌడమ్మ దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వీరు పూజలు నిర్వహించిన తర్వాతనే మిగతా కులాలకు చెందిన భక్తులు గంపల ప్రదర్శనలు చేశారు.

***రెండవ రోజు చౌడమ్మ తల్లికి బోనం సమర్పణ...***

యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి వారి జాతరలో రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పించారు. ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణతోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్‌లకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో, పూలు, పసుపు, కుంకుమతో పూజించిన గంపలతో, డప్పు దరువుల శబ్దాలకు నృత్యాలు చేస్తూ ఓ లింగా నామస్మరణలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

***మూడవ రోజు కన్నుల పండుగగా జరిగిన చంద్రపట్నం...***

లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. పసుపు కుంకుమలతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవిని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు స్వామి కళ్యాణం కథను, శ్రీకృష్ణుడి చరిత్రపై పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా జరిపించారు.

***నాల్గవ రోజు నెలవారం...***

***దేవరపెట్టే కేసారం తరలింపు***

స్వామి వారి ఐదు రోజుల జాతరలో భాగంగా నాల్గవ రోజు నెలవారపట్నం మీద స్వామి, చౌడేశ్వరి అమ్మవారికి సాంప్రదాయ పద్ధతిలో మెంతబోయిన వెంకన్న, మున్నా సందీప్ బోనం ఎత్తుకొని చెల్లించారు. తదుపరి అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజర్లు సమర్పించారు. స్వామి వారికి నాల్గు రోజులుగా లక్షలాది మంది భక్తులు చెల్లించుకున్నారని వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మవారి ముందు జంతుపూజ చేయడంతో నెలవారీ ఘట్టం ముగిసింది. తదుపరి దేవరపెట్టెను దురాజుపల్లి నుండి శివసత్తుల విన్యాసాలతో, బేరీల చప్పులతో, ఓ లింగా నామస్మరణలతో యాదవ పూజార్లు కేసారంకు తరలించారు.

***ఐదవ రోజు మకరతోరణాల ఊరేగింపు..***

చివరి రోజు సూర్యాపేట పట్టణంలో యాదవ పెద్దలు మకర తోరణాలు ఊరేగించి వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు. ఖాసీంపేట యాదవ్ హక్కుదారులు పసిడి కుండలను తమ గ్రామానికి తరలించడంతో ఐదు రోజులపాటు జరిగిన జాతర ముగిసింది.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎంట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది.

# అనుమతి లేకుండా వెంచర్‌లో అక్రమ నిర్మాణాలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తాత్కాలిక లేఔట్ పర్మిషన్ తీసుకొని ఇష్టానుసారంగా వెంచర్‌లో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని రాజపేటతండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 286లో వెంచర్ కోసం సంబంధిత యజమాని టిఎల్‌పి నెంబర్ దరఖాస్తు చేసుకుంటే అధికారులు తాత్కాలిక లేఅవుట్ పర్మిషన్ మంజూరు చేశారు. చక చకా రోడ్ల అభివృద్ధి పనులు పూర్తిచేసి అధికారుల నుండి ఫైనల్ అప్రూవల్ అనుమతి తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా వెంచర్ యజమాని ఏకంగా వెంచర్లో నిర్మాణాలు జోరుగా సాగిస్తున్నారు. పూర్తిస్థాయిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చెయ్యొచ్చా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టం జీవో నెంబర్ 67 ప్రకారం పూర్తిస్థాయి అనుమతులు వచ్చిన తర్వాతనే గ్రామపంచాయతీ నుండి నిర్మాణ అనుమతులు పొందిన తర్వాత నిర్మాణాలు చేపట్టాలి. కానీ రాజుపేటతండా గ్రామపంచాయతీ పరిధిలో చేస్తున్న వెంచర్‌కి పంచాయతీరాజ్ చట్టం వర్తిం చదా..? ఈ తతంగం మొత్తం అధికారులకు తెలిసే జరుగుతుందా లేక తెలియకుండా జరుగు తుందా అనే ప్రశ్నలు మండల వ్యాప్తంగా చక్కర్లు కొడుతున్నాయి. ఇలా తాత్కాలిక అనుమతులు పొంది ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపట్టే వెంచర్ యజమానులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగింపు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఉదయం యాగశాల ప్రవేశం నిర్వహించినారు. తదుపరి అగ్ని మథనం, అగ్ని ప్రజ్వలన కార్యక్రమాలు జరిగాయి. యాగశాలలో మూర్తి కుంభ మండల అగ్ని స్థాపనాది పాంచరాత్ర ఆగమోక్త పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దివ్యదేశ బహుమానం సమర్పణలో భాగంగా మొదటిరోజు నేడు మొట్టమొదటి దివ్యదేశం తమిళనాడులోని శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు శ్రీ పరశర లక్ష్మి నృసింహ భట్టర్ స్వామి వారు శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, మాల, అభయహస్తం తీసుకొని వచ్చి స్వర్ణగిరి దేవస్థానమ్ వ్యవస్థపాక ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారావు దంపతులకు మానేపల్లి మురళీకృష్ణ దంపతులకు అందచేశారు. పై కార్యక్రమంలో శ్రీ శ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానూజ జీయర్ స్వామి వారు వేంచేసి తమ మంగళశాసనములు అందించారు. సకల దేవతలను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించుటకు ఆలయ ధర్మకర్తలు శ్రీ మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ చేతులమీదుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి సమక్షంలో గరుడ పటమును శాస్త్రోక్తంగా ధ్వజ స్థంభం వద్ద ఎగురవేశారు. అనంతరం సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందించారు. అనంతరం శ్రీ స్వామి వారిని సూర్యప్రభ వాహనంలో కొలువుదీర్చి మేళ తాళాలు మంగళ వాద్యాల నడుమ ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించారు..

# హరితహారం చెట్లు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో క్రికెట్ ఆడడం కోసం ప్రభుత్వ దేవాదాయ శాఖ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు హరితహారం చెట్లను ధ్వంసం చేసి క్రికెట్ గ్రౌండ్ తయారు చేసినారని సంబంధిత పంచాయతీ సెక్రెటరీ వంశీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మునగాల కృష్ణారెడ్డి వెల్లడించారు.

### కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కుటుంబం...

# బీసీల విలువలను తాకట్టు పెడితే సహించేది లేదు

## స్వప్రయోజనాల కోసం.. అభివృద్ధి ప్రదాతలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు





కోదాడ, మేజర్‌న్యూస్ : స్వ ప్రయోజనాల కోసం సోషల్ వర్కర్ ముసుగులో బీసీ నినాదాన్ని తాకట్టు పెట్టి, అభివృద్ధి ప్రదాతలపై, కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ ఉత్తమ్ దంపతులపై కులం పేరుతో దూషించడాన్ని వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకో నున్నట్లు హెచ్చరించారు. ఈ నియోజకవర్గంలో కులాలకు మతాలకు, రాజకీయాలకు అతీతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య యాదవ్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ పాలూరి సత్యనారాయణ, దేగ కొండయ్య యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు గౌడ్, టీపిరిశెట్టి రాజు వర్మ, గుండెల సూర్యనారాయణ యాదవ్, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, మొండెం సైదుబాబు యాదవ్, ముత్తినేని కోటేశ్వరరావు, చింతకుంట్ల సూర్యం, ఎస్.కే.షరీఫ్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- ఆడంబరాలతో కాలయాపన చేస్తున్న రేవంత్ సర్కార్ - పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందే అభివృద్ధి

- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలందరికీ కష్టాలు తప్పడం లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. రాజాపేట మండలం నేమిల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన పాల సిద్దులు కుటుంబాన్ని శుక్రవారం రాజాపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, బీఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేనేత కార్మికులతో సహా కుల వృత్తులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కులవృత్తులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రభుత్వం చేస్తున్నట్టు వైనం కనబడుతుంది. సేఫ్టీమోకులు గీతా కార్మికులకు ఇంత వరకు ఇవ్వలేదు. సేఫ్టీ మోకులు ఇస్తే ప్రమాదాల నివారణ జరుగుతుందని ఆనాడు కెసిఆర్ ఆలోచన చేస్తే అది కూడా ఇవ్వకుండా, ఈ రాష్ట్రంలో 9 కోట్ల 80 లక్షల రూపాయలు ఎక్స్రేషియా కూడా ఈ15 నెలల్లో ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేస్తుందని, ఈ నాడు నేత కార్మికులు సుమారు 45 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆటో కార్మికులు 57 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు, గీత కార్మికులైతే లెక్కకు మించి దాదాపు ప్రమాదవశాత్తు ఆత్మహత్యలతోనే చాలామంది చనిపోయారు. అన్నదాతలైతే ఈ రాష్ట్రంలో 475 మంది అప్పుల బాధకు ఆత్మహత్యలు చేసుకున్నారని,ఒకప్పుడు అభివృద్ధి పథంలో ఉన్నటువంటి తెలంగాణ ఇవాళ ఆత్మహత్యల తెలంగాణగా మారిందని చదువుకునేటువంటి విద్యార్థులు గురుకులాల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు కూడా పురుగులు అన్నంతోని వసతులు లేక అనేక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులకు రైతు రుణమాఫీ కాలేదని, రోజుకు అబద్ధం చెపుతూ ప్రజలను మోసం చేసి ఏదో విధంగా పబ్బం గడుపుకోవాలని రైతులకు దాదాపుగా 35% కూడా రుణమాఫీ జరగలేదని, రుణమాఫీ జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు మళ్లీ రైతు భరోసా ఇస్తామని చెప్పుకుంటూ, ఎకరం అన్నారు రెండు ఎకరాలు అన్నారు మూడెకరాలు అన్నారు చివరకు 10 గుంటలు ఉన్న రైతుకు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేయడానికి రేవంత్ సర్కార్ ముఖ్యంగా ఈ రాజపేట మండలంలో అనేకమంది పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారు నాలుగు రూపాయలు లీటర్లు బోనస్ ఇస్తామని చెప్పి పేర్కొన్నారు ఒక్క రూపాయి పెంచకుండా పాడి రైతులను కూడా మోసం చేశారని, ఏ ఒక్క పని కూడా జరగలేదు, లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మికి అదనంగా తులం బంగారం అదనంగా ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. కేసీఆర్ బాలింతలకు పౌష్టికాహారం కోసం కేసీఆర్ కిట్టు ఇస్తే కెసిఆర్ మీద కోపంతో కేసీఆర్ కిట్టును కూడా ఆపేశారు అదేవిధంగా మహిళలకు ప్రతినెల 2500 అకౌంట్లో వేస్తానని చెప్పినటువంటి మాట, మహిళలందరూ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. 2500 రూపాయలు అకౌంట్‌లో వేయకుంటే కచ్చితంగా నిలదీసే పరిస్థితి వస్తుందని, తెలంగాణ పార్టీ ఆవిర్భవించి25 సంవత్సరాలు అవుతున్న, టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిన మార్చి లేదా ఏప్రిల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు అన్ని గ్రామాల్లో జరుపుకోవాలని కేసిఆర్ పిలుపునిచ్చారని తెలంగాణ రాష్ట్రానికి కాపాడేది కేవలం టిఆర్ఎస్ పార్టీ అని రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కాంగ్రెస్ బిజెపి పార్టీలు పనిచేస్తున్నాయని కానీ ఇవాళ తెలంగాణను అన్ని విధాల కాపాడుకునే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని దీనికి గెలుపు, ఓటములు లెక్కలేదని తెలంగాణ ప్రజలు ప్రజలు సుభిక్షంగా ఉండాలని కెసిఆర్ ఆకాంక్షాన్ని రాజకీయాలను పక్కనపెట్టి తెలంగాణలో కాపాడుకునేది బీఆర్ఎస్ పార్టీ అని తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదాని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ రంగం కూడా అభివృద్ధి చెందలేదని, అనేక రకాలుగా కమిషన్లకు కక్కుర్తి పడి తెలంగాణను కాపాడాలని సోయి రేవంత్ రెడ్డికి ఎక్కడ లేదని, జిడిపి పడిపోయిందని వారి జేబులు నింపుకోవడానికి ఇవాళ కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని తెలంగాణను కాపాడే బాధ్యత టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని కెసిఆర్ దిశ నిర్దేశం, ఆయన ఆలోచన కోసం తెలంగాణలో ముందు భావితరాలకు పునర్నిర్మాణ అంకితం కావాలని తెలంగాణను కాపాడుకోవాలని, ఈ సంవత్సరం అంతా తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర, అహింసా లేకుండా అద్భుతంగా తెలంగాణ సాధించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అదేవిధంగా గత పది సంవత్సరాలుగా గొప్పగా భారతదేశ చిత్రపటంలో కెసిఆర్ పరిపాలన ఒక సువర్ణ అక్షరాలతో నిలిచిపోయే విధంగా చూసినటువంటి పరిపాలన. రైతు బంధు కావచ్చు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవాళ ఆలేరు నియోజకవర్గానికి వచ్చే నీళ్లు ఇవాళ కాళేశ్వరం నుంచి మల్లన్న సాగర్ ద్వారా వచ్చే నీళ్లు ఆనాడు కాలువలు తవ్వినే కదా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చినాక ఏ ఒక్కటన్నా టెండర్లు వేశారా. జెసిబి లతో కాలువలు తవ్వారా ఇవ్వాళ వచ్చే నీరు కెసిఆర్ ఇచ్చిన నీళ్లు కెసిఆర్ కు ఆలేరు నియోజకవర్గ, యాదాద్రి జిల్లా ప్రజలంతా రుణపడి ఉన్నారని, కెసిఆర్ నాయకత్వంలో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోపాల్, మాజీ ఎంపీపీ బాలమణి, మండల మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గుర్రం నరసింహులు, గుంటి కృష్ణ, రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, సెక్రెటరీ జనరల్ సంధిలా భాస్కర్, యువజన నాయకులు పల్లె సంతోష్, బెడిదే వీరేశం, బొంగోని ఉప్పలయ్య, వరుణ్ రమేష్, డొంకెన మహేందర్ పాల్గొన్నారు.